# మరగాళ్ళ నృత్యం

కాళ్లక్రింద చెక్క కాళ్లను బిగించుకొని చేసే నృత్యమే మరగాళ్ల లేక మరకాళ్ల నృత్యం. ఈ నృత్యంలో 4 గురు కళాకారులుంటారు మరియు 4 గురు డప్పు వాయిస్తూ వుంటారు. డప్పు వాద్యానికి అనుగుణంగా కళాకారులు నృత్యం చేస్తూ వుంటారు.

పూర్వం పీర్లపండగలప్పుడు చేసే ప్రదర్శనను ఇంకా విస్తృతపరచి ఈ నృత్యాన్ని రూపొందించటం జరిగింది. ఏమాత్రం కాలుజారినా కళాకారుడు పడిపోయి నడుమ విరిగే ప్రమాదం ఉంది. అందుకని ఈ కళాకారులు నునుపుగా ఉన్న ఉపరితలంపై కాకుండా నేలమీద ఈ కళ ప్రదర్శించుటకు యిష్టపడతారు.

ఈ నృత్యం చేస్తూ కళాకారులు క్రిందపడవేసిన 10 రూపాయలనోటును మరియు గుడ్డను తీసికొనుట ఒక ప్రత్యేకాకర్షణ. ఈ నృత్యం కళాకారులందరూ బోయి వాల్మీకి కులానికి చెందినవారు. దేవతా ఉత్సవాల సమయాలలో, పీర్లపండుగల సమయంలో, ప్రచారమప్పుడు ప్రభుత్వం ఏర్పాటుచేసే అభివృద్ధికార్యక్రమాలకు గ్రామాలలో మరియు పట్టణాలలో ఈ నృత్యం చేస్తారు. ఈ కళ అనంతపురం జిల్లాలో ప్రచారంలో ఉంది. ప్రస్తుతం ఈ కార్యక్రమాలు ఎక్కువ లేకపోవుటవల్ల వీరు కూలీ చేసుకొనుచున్నారు.

తాతలనుండి వస్తున్న ఈ కళను శ్రీ రాజప్ప ప్రదర్శిస్తున్నారు. వీరిది ధర్మవరం గ్రామం, పందిరిపల్లి మండలం, ఈ నృత్యం ప్రదర్శించువారు అనంతపూరు జిల్లా, ధర్మవరం బత్తాలపల్లె మండలాల్లోని సుబ్బారావు పేట, అప్పరాజచెరువు గ్రామాల్లో ఉన్నారు.